
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల

5★★★ జిల్లా వార్తలు

బుధవారం 18 జూన్ 2025



కొత్త పట్టాదారుల నుంచి దరఖాస్తులు..

కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులకు సైతం రైతు భరోసా అందించనున్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం జూన్ 5 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన వారు ఈనెల 20 వరకు భరోసా కోసం దరఖాస్తులు చేసుకునే వీలు కల్పించారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారి సమగ్రమైన సమాచారాన్ని ఆన్లైన్‌లో వ్యవసాయ అధికారులు సంబంధిత ఖాతా నంబర్ పట్టాదారుడిగా నిర్ధారించుకున్న తర్వాత అప్లోడ్ చేస్తారు. బ్యాంకు ఖాతాలు పట్టాదారు పుస్తకం మొదటి పేజీ పోర్టల్‌లో నమోదు చేస్తారు. సమగ్రమైన వివరాలు ఇచ్చిన తర్వాత కొత్తవారికి రైతు భరోసా అందిస్తారు.

వానాకాలం పంటల్లో అందించే రైతు భరోసా..

మండలం	రైతులు	పెట్టుబడి సాయం (రూపాయల్లో)
గంభీరావుపేట	13,385	12,91,43,629
ఇల్లంతకుంట	18,640	23,27,85,269
ముస్తాబాద్	15,358	17,70,40,629
సిరిసిల్ల	5,059	3,79,66,179
తంగళ్లపల్లి	14,038	14,71,00,612
వీర్నపల్లి	4,566	4,44,47,230
ఎల్లారెడ్డిపేట	13,243	13,45,63,236
బోయిన్‌పల్లి	11,375	13,06,75,983
చందుర్తి	10,767	13,22,93,955
కోనరావుపేట	13,449	15,27,00,635
రుద్రంగి	3,885	5,12,68,317
వేములవాడ	7,440	6,64,32,129
వేములవాడరూరల్	8,485	9,64,63,461
మొత్తం	1,39,690	153,28,81,264

రైతుల్లో పెట్టుబడి సంబురం

- భరోసా డబ్బులు విడుదల
- తొమ్మిది రోజుల్లో అన్నదాతలందరికీ సాయం
- 1,39,690 మంది రైతులు.. రూ.153.28 కోట్లు
- మొదటి విడతగా 1,10,424 మంది రైతులకు..
- రైతు ఖాతాల్లో తొలిరోజు రూ.43.22 కోట్లు

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

వానాకాలం పంటల సాగుకు భరోసా అందిస్తూ పెట్టుబడి సాయం డబ్బులను ప్రభుత్వం విడుదల చేసింది. తొమ్మిది రోజుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి. తొలి విడత డబ్బులు ట్రెజరీకి చేరడంతో పాటు రైతు ఖాతాల్లోనూ జమ కావడం మొదలైంది. రైతు భరోసా విడుదల కావడంతో జిల్లా రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

రైతు భరోసా కింద ఎకరానికి రూ 6 వేల చొప్పున మొదటగా 5 ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు కొత్త పట్టాదారులకు భరోసా అందించే దిశగా ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించారు. రాజ న్న సిరిసిల్ల జిలాల్లో 13 మండలాల్లోని 175 క్లస్టర్లలో రైతు భరోసా కింద 1,39,690 మంది రైతులకు రూ.153 కోట్ల 28 లక్షల 81వేల264 పెట్టుబడి సాయం అందజేసే విధంగా నిర్ణయించారు. ఇందులో భాగంగా ట్రెజరీల్లో డబ్బులు జమ చేశారు.

మొదటి విడతగా రూ 99.61 కోట్లు..

జిల్లాలో రైతు భరోసా కింద మొదటి విడత జిల్లా ట్రెజరీ ద్వారా 1,10,424 మంది రైతుల ఖాతాల్లో రూ 99 కోట్ల 61 లక్షల 65వేల241 పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నారు. మంగళవారం జిల్లాలో 76,974 మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్ల 22లక్షల 42 వేల 859 జమ అయ్యాయి. జిల్లాలో గత యాసంగిలో 70.03 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ 70 కోట్ల 3 లక్షల 39వేల 286 జమ చేశారు. ఈసారి పూర్తి స్థాయిలో రైతులందరికీ భరోసా వస్తుందనే ఆశతో ఉన్నారు.

వానాకాలం సాగు 2.43 లక్షల ఎకరాలు

జిల్లాలో వానాకాలంలో 2 లక్షల 43 వేల 783 ఎకరాల్లో వివిధ పంటలు సాగుకు రైతులు సిద్ధమయ్యారు. ఇందులో వరి లక్షా 84 వేల 860 ఎకరాలు, పత్తి 49,760 ఎకరాలు, పెసర 79 ఎకరాలు, కందులు 1,155 ఎకరాలు, జొన్నలు 14, మొక్కజొన్న 1,600 ఎకరాలు, ఇతర పంటలు 6,304 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనాలు వేశారు. మండలాల వారీగా చూస్తే.. గంభీరావుపేటలో 19,330 ఎకరాలు, ఇల్లంతకుంటలో 38,470 ఎకరాలు, ముస్తాబాద్‌లో

మిగతా 8వ పేజీలో

సకాలంలో ఆర్డర్ పూర్తిచేయాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పురోగతిపై సమీక్ష

సిరిసిల్ల, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): వస్త్ర పరిశ్రమ సొసైటీలకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని, చీరల ఉత్పత్తి ఆర్డర్ సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సమీకృత రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో చీరల ఉత్పత్తి పురోగతిపై చేనేత జౌళి, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజ రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మ్యాక్స్ సంఘాల సభ్యులు, ఆసాములతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్దేశిత గడువులోగా చీరల ఉత్పత్తి ఆర్డర్ పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్ ద్వారా వస్త్ర పరిశ్రమ కార్మికులకు 8నెలల పాటు ఉపాధి లభిస్తుందని, మిగిలిన 4నెలలు కూడా ఉపాధి లభించే విధంగా ఇతర శాఖల నుంచి ఆర్డర్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని, ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

చీరల ఉత్పత్తి వేగవంతం చేయాలి

- చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్

నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు పంపిణీ చేసేందుకు నిర్ణయించిందని చీరల ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం చేయాలని చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య అన్నారు. మొదటి చీర పంపిణీ చేసేందుకు సిరిసిల్లలోని 131 మ్యాక్స్ సొసైటీ పరిధిలోని 16424 వేల పవర్‌లూమ్స్ 4 కోట్ల 30 లక్షల మీటర్ల చీరల ఉత్పత్తి ఆర్డర్ జనవరి, మార్చి నెలలో రెండు దశలలో అందించిందన్నారు. మొదటి దశ 2 కోట్ల 12 లక్షల మీటర్ల చీరలు ఉత్పత్తి ఆర్డర్‌కు ఇప్పటివరకు సిరిసిల్ల చేనేత సొసైటీ నుంచి 50 లక్షల 55 వేల మీటర్ల ఉత్పత్తి పూర్తి చేశామని అన్నారు. ఆగస్టు 15 నుంచి చీరల పంపిణీ చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. 45రోజుల గడువులో 3.5 కోట్ల మీటర్ల చీర ఉత్పత్తి చేయాలని, ప్రతి సొసైటీ పరిధిలో ఉన్న పవర్‌లూమ్స్‌లు పూర్తి స్థాయిలో చీరల ఉత్పత్తి చేయాలని, రోజూ ఉదయం, రాత్రి షిఫ్టుల్లో పని చేయాలన్నారు. పవర్ లూమ్స్‌లలో కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పాత బకాయిలను దాదాపు పూర్తి స్థాయిలో చెల్లింపులు చేశామని, ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని శాఖల నుంచి బట్ట ఉత్పత్తి ఆర్డర్లు చేనేత సొసైటీలకు వస్తుందని, స్కూల్,అంగన్‌వాడీల యూనిఫామ్ దుస్తులు ఆర్డర్ అందించామని,రాబోయే రోజుల్లో దేవాదాయ శాఖ నుంచి మరో ఆర్డర్ వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద ప్రభుత్వం అందించే ఆర్డర్ చాలా పెద్దదని, దాదాపు సంవత్సరానికి 9 కోట్ల మీటర్ల బట్ట ఉత్పత్తి చేయాల్సి ఉంటుందన్నారు. సొసైటీలు చీర ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం చేసి సకాలంలో ఆర్డర్ పూర్తి చేయాలన్నారు. ప్రతి సొసైటీకి కేటాయించిన లక్ష్యంలో కనీసం జూన్ నెలాఖరు వరకు 50 శాతం పూర్తి చేయాలని, లేని పక్షంలో సంబంధిత సొసైటీ ఆర్డర్ రద్దు చేసి 50 శాతం పూర్తి చేసిన సొసైటీలకు ఆర్డర్ అందిస్తామన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన ఆర్డర్‌లన్నీ రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రతివారం రూ 4వేల నుంచి 5వేల వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తి చేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్‌కు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.అనంతరం సొసైటీల వారీగా చీరల ఉత్పత్తి పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేసి ఖచ్చితమైన ఆర్డర్ వివరాలను నమోదు చేశారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

టెక్స్‌టైల్ పార్క్ యజమానులతో సమావేశం

సిరిసిల్ల సమీపంలోని టెక్స్‌టైల్ పార్క్ యజమానులతో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం మినీ సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్ పార్క్ యజమానులు తమకు ప్రభుత్వం నుంచి మరిన్ని బట్ట ఉత్పత్తి ఆర్డర్లు ముందస్తుగా ఇవ్వాలని, తమ సమస్యలు పరిష్కరించాలని శైలజా రామయ్యార్‌ను కోరారు. వివిధ శాఖలకు అవసరమైన ఆర్డర్లు అందజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నాణ్యతతో వస్త్రాలు ఉత్పత్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్యనారాయణ గౌడ్, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్ వెంకటేశ్వర్ రావు, సిరిసిల్ల మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ స్వరూపరెడ్డి, ఏడీ రాఘవరావు, టెక్స్‌టైల్ పార్క్ యజమానుల సంఘం అధ్యక్షుడు అన్నల్‌దాస్ అనిల్ వివిధ మ్యాక్స్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు యజమానులు ఆసాములు తదితరులు పాల్గొన్నారు.



టెక్స్‌టైల్ పార్క్ యాజమానుల సంఘం ప్రతినిధులతో సమీక్ష నిర్వహిస్తున్న శైలజ రామయ్యార్

బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్ ఇవ్వాలి

- తెలంగాణ బీడీ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి అజ్జ వేణు



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి అజ్జ వేణు

సిరిసిల్ల టౌన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా బీడీ కార్మికుల ఆసరా పెన్షన్ రూ.4016 వెంటనే ఇవ్వాలని తెలంగాణ బీడీ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి అజ్జ వేణు అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణం కార్మిక భవనంలో విలేకరుల సమావేశంలో అజ్జ వేణు మాట్లాడారు. ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా బీడీ కార్మికులు, బట్టివాలా, షేకర్లు, ప్యాకర్లు, గుమస్తాలు, అనుబంధ కార్మికులందరికి ఆసరా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేములవాడ నాంపెల్లిలో ఈఎస్ఐ ఆసుపత్రి ఉండేదని దానిని తొలగించి తంగళ్ళపల్లిలో ఈఎస్ఐ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారని అన్నారు. సంవత్సరాలు గడిచిన ఆసుపత్రి నిర్మాణం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని త్వరగా నిర్మాణం పూర్తి చేసి కార్మికులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇళ్లులేని బీడీ కార్మికులకు తక్షణమే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ పేరుతో కార్మికుల వేతనాల నుండి డబ్బులు కట్ అవుతున్నాయి కాని ఈఎస్ఐ ఆసుపత్రి మాత్రం కార్మికులకు అందుబాటులో లేక పోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బీడీ కార్మికులకు యాజమాన్యాలు అవసరం లేని వస్తువులను బలవంతంగా అట్టగట్టడం మానుకోవాలన్నారు. యాజమాన్యాలు వీడీప ప్రకారం పెరిగిన వేతనాలను బీడీ కార్మికులకు, టేకేదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో తెలంగాణ బీడీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు కేవీ అనసూర్య, గౌరవ అధ్యక్షుడు కడారి రాములు, ఏఐటీయూసీ నాయకులు పంతం రవి, మీసం లక్ష్మన్, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుకాదేవి ఉత్సవాలు ప్రారంభం

ఇల్లంతకుంట, జూన్ 17(ఆంధ్రజ్యోతి) : మండలంలోని గాలిపెల్లి గ్రామంలో ఘనంగా రేణుకాదేవి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవాలలో భాగంగా తొలిరోజైన మంగళవారం రేణుకాదేవికి బోనాలు తీశారు. డప్పు చప్పుళ్ల, శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలు ఎత్తుకొని ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. మూడురోజులపాటు జరిగే ఉత్సవాల్లో బుధవారం ఆలయంచట్టూ బండ్ల ప్రదక్షిణ జరుగనుంది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



గాలిపెల్లి గ్రామంలో బోనాలు తీస్తున్న మహిళలు

కన్నుల పండువగా వేణుగోపాల స్వామి కల్యాణం



వేణుగోపాల స్వామి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



తలంబ్రాలు పోస్తున్న కన్యాదాతలు

వేములవాడ కల్చరల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన వేణుగోపాల స్వామి వారి కల్యాణాన్ని అర్చకులు మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు. వేణుగోపాల స్వామి వారి ఆలయంలో అర్చకులు నమిలికొండ ఉమేష్‌శర్మ, సురేష్, గణేష్, శివ, గిరిల ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మంగళవారం వరకు లోక కల్యాణార్థం అధ్యయనోత్సవాలు నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవానికి కన్యాదాతలుగా రాచకొండ భాను-క్రాంతిలు వ్యవహరించి తెల్లవారు జామున ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 11.55 గంటలకు శ్రీరుక్మిణిసత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి కల్యాణం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి-సదస్యం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద అందజేశారు. రాత్రి 8.30 గంటల నుంచి ఏకాంత సేవతో ఉత్సవాన్ని ముగించారు. శ్రీవేణుగోపాల స్వామివారి కల్యాణానికి ఆలయ ఈవో రాధాబాయితో పాటు భక్తులు హాజరయ్యారు.

వేములవాడ భూనిర్వాసితులకు నష్ట పరిహారం పంపిణీ



భూ నిర్వాసితులకు చెక్కులను అందజేస్తున్న కలెక్టర్

సిరిసిల్ల కలెక్టరేట్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : వేములవాడ పట్టణంలోని ప్రధాన రోడ్డు విస్తరణలో భూములను కోల్పోయిన నిర్వాసితులకు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ నష్టపరిహారం చెక్కులను అందజేశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం వేములవాడ పట్టణానికి చెందిన వారికి చెక్కులను అందించారు. వేములవాడ పట్టణంలోని మూలవాగు వంతెన నుంచి రాజరాజేశ్వరస్వామి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో అందులో భూములను కోల్పోతున్న నిర్వాసితులు ఇప్పటివరకు 150మందికి నష్టపరిహారం చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఇన్‌చార్జ్ ఆర్డీవో రాధాబాయి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీలు

సిరిసిల్ల టౌన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఆషాఢ మాసం సందర్భంగా సిరిసిల్ల నుంచి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీలు ఈనెల 27 నుంచి డీలక్స్ బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్నామని సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్ రావు అన్నారు. మంగళవారం డిపో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల పట్టణం నుంచి మానసాదేవి దేవాలయం, కొమరవెల్లి, కొండపోచమ్మ, యాదాద్రి, స్వర్ణగిరి దేవస్థానాలకు బస్సు సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. సిరిసిల్ల నుంచి శుక్రవారం సాయంత్రం బస్సు బయలుదేరి స్వర్ణగిరి చేరుకొని తిరిగి తెల్లవారు యాదాద్రి, కొమరవెల్లి, కొండపోచమ్మ, మానసాదేవి దేవాలయం చేరుకుంటుందన్నారు. సిరిసిల్లకు తిరిగి శనివారం సాయంత్రం బస్సు చేరుకుంటుందన్నారు. ఈ టూర్‌కు ఒక్కో ప్రయాణికుడికి రూ.670 టికెట్ ధర ఉంటుందన్నారు. 35 మంది ప్రయాణికుల బృందం ఉంటే వారికి బస్సును ప్రత్యేకంగా కేటాయిస్తామని సీట్లు రిజర్వేషన్ చేసుకోవాలన్నారు. సీటు రిజర్వేషన్ కోసం 9263403971, 7382850616, 6304171291, 9959225929 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఘనంగా ఈసీసీఈ డే

సిరిసిల్ల టౌన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణం గణేష్‌నగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం ఘనంగా ఈసీసీఈ డేను నిర్వహించారు. పిల్లల ప్రీ స్కూల్ బుక్స్, పిల్లల అభివృద్ధి కార్డులు, ప్రీ స్కూల్ మెటీరియల్స్‌ను అంగన్‌వాడీలో ప్రదర్శించారు. అనంతరం పిల్లల తల్లులు, నాన్నమ్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ జి వింధ్యారాణి, జి అరుణ, సుజాత, జ్యోతి, పద్మదేవి, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

- బోనం మొక్కుల చెల్లింపు



బద్దిపోచమ్మ దర్శనం కోసం క్యూలైన్‌లో నిరీక్షిస్తున్న భక్తులు 7

వేములవాడలో కొనసాగుతున్న కూల్చివేతలు

- పనులను పరిశీలించిన ఎస్పీ



భవనాన్ని తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్ 7

PM SHRI SCHOOL JAWAHAR NAVODAYA VIDYALAYA
(A unit of Navodaya Vidyalaya Samiti)
Ministry of Education, Deptt. Of School Education & Literacy Govt. of India
Choppadandi, Karimnagar Dist. Telangana-505415.

F.No: 5-2/JNVC/2025-2026/ Date : 17.06.2025

SALE NOTICE

The Sealed Quotations are invited for disposal of scrap items 1. Vehicle (Allwyn Nissan) 2.Hostel Items 3. Teaching Aids 4.Music Items 5. Medical Items 6. Office Quipment items 7. Other Equipment items 8.Furniture items 9.Gift items of Jawahar Navodaya Vidyalaya, Choppadandi, Karimnagar District "AS IS WHERE IS BASIS"

The prescribed quotations can be obtained from the office of the undersigned 19.06.2025 to by submitting an application on any working day from 21.06.2025 between 11 am to 4 pm on payment of Rs. 200/- in online / DD (non refundable). The sealed quotations will be received on 23.06.2025 11 am and the same will be opened on 23.06.2025, 12.00 Noon in the vidyalaya office.

The office reserves the right to accept or to reject without assigning reasons.

Sd/- Principal,
JNV Karimnagar.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ BADHI KIRAN S/O. RAJALINGAM, H.NO.2-94, THATLAVAI, MANDAL: RAIKAL, DISTRICT JAGTIAL (T.G), PIN: 505460. HAVE CHANGED MY NAME AS **BADDI KIRAN** S/O. RAJALINGAM

AJK-238129

CHANGE OF NAME

★ BADHI VANITHA W/O. KIRAN, H.NO: 2-94; THATLAVAI, MANDAL : RAIKAL DISTRICT: JAGTIAL (T.G), PIN: 505460 HAVE CHANGED MY NAME AS **BADDI VANITHA** W/O. KIRAN

AJK-238130

3+2

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్: 9703618691, 99854 10640

ఇజ్రాయెల్‌లో జగిత్యాల వాసి మృతి


రవీందర్ (ఫైల్)

జగిత్యాల అర్బన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): బతుకు దెరువు కోసం ఇజ్రాయెల్ దేశానికి వెళ్లిన జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన రెవెల్ల రవీందర్ (48) అనే వ్యక్తి రెండు రోజుల క్రితం గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇజ్రాయిల్‌లో కొన్ని రోజులుగా జరుగుతున్న యుద్ధం వల్ల ఎక్కడా పనిదొరక్క పోవడంతో పాటు అనారోగ్యానికి గురై వైద్యం అందక తన భర్త మృతి చెందాడని రవీందర్ భార్య విజయలక్ష్మి రోదిస్తూ తెలిపింది. రవీందర్ రెండేళ్ల క్రితం అప్పు చేసి ఇజ్రాయిల్ దేశానికి వెళ్లాడని అనంతరం కొన్ని రోజులకు అనారోగ్యం బారిన పడి తర్వాత కుదుటపడ్డాడని భార్య విజయలక్ష్మి పేర్కొన్నారు. ఇజ్రాయిల్‌లోని రమాత్‌గాన్ పట్టణంలో ఓ గదిలో ఉంటున్న రవీందర్ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మరణించాడని అతడితో గదిలో కలిసి ఉంటున్న వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా మృతుడికి కూతురు ఆకాంక్ష, కుమారుడు అమర్‌నాథ్ ఉన్నారు. రవీందర్ కుటుంబ సభ్యులను జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జ్యోతి దంపతులు మంగళవానం పరామర్శించారు.

రవీందర్ మృతి విషయం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు తెలియజేశామని, ఇజ్రాయిల్‌లోని భారత ఎంబసీ అధికారులను సంప్రదించి మృతదేహం త్వరగా స్వదేశానికి రప్పించే ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు జ్యోతి తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కరీంనగర్ క్రైం, జూన్ 17(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలం చింతకుంటలోని ఆర్‌కేనగర్‌లో మంగళవారం 13 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి తెలిపారు. ఉదయం పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఒక గూడ్స్ క్యారియర్‌లో 35 బ్యాగ్‌లలో 13 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం గుర్తించామని పేర్కొన్నారు.

బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహన డ్రైవర్ తూర్పాటి క్రాంతి కుమార్, వాహన యజమాని హస్తం కారుణాకర్‌పై కేసు నమోదు చేశామని, బియ్యం సీజ్ చేశామని తెలిపారు. పట్టుబడిన బియ్యం విలువ రూ.28 వేలు ఉంటుందని పేర్కొ న్నారు.

బడిని కాపాడుకుందాం..

- ఒక నాడు ఎంతో మందిని తీర్చిదిద్దిన ఉల్లంపల్లి పాఠశాల
- నేడు విద్యార్థులు లేక ప్రశ్నార్థకంగా మారిన మనుగడ..

చిగురుమామిడి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఒక నాడు అనేక మందిని తీర్చిదిద్దిన పాఠశాల ఇది.. నేడు విద్యార్థులు లేక దాని మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థుల సంఖ్యను పెంచుకునేందుకు గ్రామస్థులు పూనుకుంటేనే పాఠశాల బతుకుంది.. లేకపోతే మూతపడే ప్రమాదంలో ఉంది. చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో ఎనిమిది తరగతులు ఉన్నాయి. ఈ పాఠశాల గతంలో పలు అంశాల్లో ఉమ్మడి జిల్లాలో ఆదర్శంగా నిలిచింది. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు క్రీడాకారులుగా ఎదిగారు. పలువురు ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. ఒకప్పుడు విద్యార్థులతో కళకళలాడిన పాఠశాలలో ప్రస్తుతం 13 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. పాఠశాలలో ఉన్న ఎనిమిది మంది ఉపాధ్యాయుల్లో ముగ్గురిని డిప్యుటేషన్‌పై వేరే పాఠశాలలకు కేటాయించారు. ప్రస్తుతం ఐదుగురు విధులు నిర్వహిస్తున్నారు. కనీసం 30 మంది విద్యార్థులు ఉంటేనే పాఠశాల కొనసాగుతుంది. గ్రామంలో అధికారులు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు. అయిన గ్రామస్థులు తమ పిల్లలను చేర్పించేందుకు ఆసక్తి చూపించడం లేదు. విద్యార్థులకు ఇంగ్లీష్‌లో బోధించడానికి ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిరహిస్తున్నా గ్రామస్థులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకే పంపుతున్నారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అయినా స్పందన కనిపించడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల అర్హత ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడికి పంపించాలని సిబ్బంది కోరుతున్నారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల మూత పడితే అనేక ఇబ్బందులు వస్తాయని పూర్వ విద్యార్థులు అంటున్నారు. ఇక్కడ చదివిన విద్యార్థుల రికార్డులు మండలం కేంద్రానికి తీసుకెళ్తారని, ఏవైనా సర్టిఫికెట్స్ కావాలంటే ఇబ్బందులు ఎదురవుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఇక్కడ చదివిన వాళ్ల ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలుపుతున్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరుతున్నారు.


ఉల్లంపల్లిలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు (ఫైల్)


విద్యార్థులకు పూలతో స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు (ఫైల్)

నాణ్యమైన విద్యను అందిస్తాం..

- పాఠశాల ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తామని, లేకపోతే తమపై చర్యలు తీసుకోవచ్చని పాఠశాల ఉపాధ్యాయులు అంటున్నారు. పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ఉచితంగా విద్య, పుస్తకాలు, యూనిఫామ్స్ ప్రభుత్వం అందిస్తుందని తెలుపుతున్నారు. విద్యార్థులను క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్దుతామని అంటున్నారు.

అత్తపై దాడి కేసులో అల్లుడికి మూడేళ్ల జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, జూన్ 17(ఆంధ్రజ్యోతి): అత్తపై దాడిచేసిన కేసులో అల్లుడికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 2వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం తీర్పు వెల్లడించారు. సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ వివరాల ప్రకారం... కరీంనగర్ పట్టణంలోని బోయవాడకు చెందిన రాపోలు శశికళ కూతురు పద్మావతిని సిరిసిల్ల పట్టణంలోని సిద్దులవాడలో ప్రేమ్‌సాగర్‌రావుకు 30ఏళ్ల క్రితం ఇచ్చి పెళ్లిచేశారు. కొంతకాలంగా పద్మావతి, ప్రేమ్‌సాగర్‌రావులు తరచూ గొడవ పెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో మే 9, 2017న అత్త శశికళపై అల్లుడు ప్రేమ్‌సాగర్‌రావు దాడిచేసి కొట్టాడు. ఈ సంఘటనపై ఆమె ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ రవి ప్రేమ్‌సాగర్‌రావుపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో అల్లుడు ప్రేమ్‌సాగర్‌రావుకు మూడేళ్ల జైలు శిక్ష, రూ. 2వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ప్రవీణ్ తీర్పు ఇచ్చారని సీఐ కృష్ణ తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

చొప్పదండి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): చొప్పదండి పట్టణానికి చెందిన మాచర్ల నరేష్, శివరామకృష్ణలు వేర్వేరుగా తమ సెల్‌ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయగా ఫోన్‌లను పట్టుకుని వారికి అప్పగించినట్లు ఎస్ఐ నరేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఇఐఆర్ పోర్టల్ ఆపరేటర్ శ్రీజను ఎస్ఐ అభినందించారు.

బంగారం పేరుతో బురిడీ

- రూ. 22.46 లక్షలతో పరారు
- పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు

హుజూరాబాద్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి తన బంగారం బ్యాంకులో తాకట్టు పెట్టానని చెప్పి.. మరో ప్రైవేట్ ఫైనాన్స్ నుంచి డబ్బులు తీసుకొని బురిడీ కొట్టించిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. సైదాపూర్ మండలం జాగీర్‌పల్లి గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి ఐదు రోజుల క్రితం హుజూరాబాద్ పట్టణంలోని మణప్పురం గోల్డ్‌లోన్ ఫైనాన్స్‌కు వెళ్లాడు. తన వద్ద ఉన్న 350గ్రాముల బంగారం ఐసీఐసీఐ బ్యాంకులో తాకట్టులో ఉందని చెప్పాడు. తనకు ఎక్కువ మొత్తంలో డబ్బులు కావాలని అడిగాడు. దీంతో ఫైనాన్స్ నిర్వాహకులు లోన్ ఎంత ఉందని అడగగా రూ. 22.46లక్షలు ఉందని కృష్ణ తెలిపారు. దీనికి సదరు ఫైనాన్స్ నిర్వాహకులు కృష్ణ బ్యాంకు ఖాతాకు రూ. 22.46 లక్షలు జమ చేశారు. ఆ తర్వాత మణప్పురం ఫైనాన్స్ నిర్వాహకుడు, కృష్ణలు హుజూరాబాద్‌లోని ఐసీఐసీఐ బ్యాంకు వెళ్లారు. అప్పటికే సాయంత్రం కావడంతో బ్యాంకు సిబ్బంది రేపు రావాలని సూచించారు. మరుసటి రోజు రెండో శనివారం, ఆదివారం కావడంతో బ్యాంకుకు సెలవులు వచ్చాయి. సోమవారం ఫైనాన్స్ నిర్వాహకులు ఐసీఐసీఐ బ్యాంకుకు వెళ్దామని కృష్ణకు ఫోన్ చేయగా వస్తానని చెప్పి పరారయ్యాడు. దీంతో ఫైనాన్స్ నిర్వాహకులు ఐసీఐసీఐ బ్యాంకు వెళ్లి ఆరాతీయగా, అప్పటికే కృష్ణ బ్యాంకు ఖాతా నుంచి నగదు మొత్తాన్ని ట్రాన్స్‌ఫర్ చేశాడు. గమనించిన మణప్పురం ఫైనాన్స్ నిర్వాహకులు హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు.

ఏసీబీకి చిక్కిన ఏఈ, సీనియర్ అసిస్టెంట్

- అద్దె కారు బిల్లు తయారీకి రూ.8 వేల డిమాండ్
- లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

కరీంనగర్ క్రైం, జూన్ 17(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ శరత్, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్‌రావు అద్దె కారు యజమాని వద్ద 8 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా మంగళవారం సాయంత్రం కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కరీంగనర్ జిల్లా పరిషత్ కార్యాలయంలోని పంచాయతీరాజ్ శాఖలో విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేస్తున్న ఏఈ శరత్ కొంతకాలంగా కరీంనగర్‌కు చెందిన రాజు అనేవ్యక్తి కారును అద్దెకు తీసుకున్నాడు. దీనికి ప్రభుత్వం నుంచి బిల్లును చెల్లించాల్సి ఉంది. గత 6 నెలల బిల్లు పెండింగ్‌లో ఉంది. కొద్ది రోజుల కిందట 4 నెలల అద్దెను చెల్లించిన సమయంలోనూ కొంత మొత్తం లంచంగా బాధితుడు చెల్లించాడు. దాదాపు 1.8 లక్షల రూపాయల కారు అద్దె బిల్లును తయారు చేసేందుకు 8 వేల రూపాయలు లంచం ముట్టజెప్పాలని కారు యజమానిని ఏఈ, సీనియర్ అసిస్టెంట్‌లు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారి సూచనలతో మంగళవారం సాయంత్రం జిల్లాపరిషత్ కార్యాలయంలోని ఏఈ కార్యాలయంలో 8 వేల రూపాయలను సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్ ద్వారా తీసుకుంటుండగా ఇద్దరిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. విచారణ అనంతరం కరీంనగర్ ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరుపరుస్తామని కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపారు. అరెస్టు చేసిన ఇద్దరు ఉద్యోగులను ఏసీబీ కార్యాలయానికి తరలించారు. పట్టుబడిన నగదు, కారు అద్దెబిల్లుకు సంబంధించిన బిల్లు పత్రాలు, ఇతర ఫైళ్లను సీజ్ చేశారు.


ఏసీబీకి పట్టుబడిన ఏఈ శరత్, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్

మాజీ ఎంపీటీసీ ఆత్మహత్య

- భూ తగాదాలు, వేధింపులతో పాటు ఆర్థిక ఇబ్బందులు కారణం
- తన చావుకు ఇద్దరు కారణమంటూ సూసైడ్ నోట్

తంగళ్లపల్లి, జూన్ 17(ఆంధ్రజ్యోతి): భూ తగాదాలు.. రియల్ ఎస్టేట్ వేధింపులు, ఆర్థిక ఇబ్బందులతో మాజీ ఎంపీటీసీ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం.. అంకుసాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య(48) మంగళవారం తెల్లవారు జామున పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీఆర్ఎస్ నాయకుడైన కుంటయ్య సోమవారం కేటీఆర్‌ను ఏసీబీ ప్రశ్నిస్తుండడంతో మద్దతుగా హైదరాబాద్‌కి వెళ్లి తిరిగిరాలేదు. తెల్లవారు జామున 2 గంటల ప్రాంతంలో తన చావుకు కారణం ఇద్దరు వ్యక్తులు అంటూ సూసైడ్ నోట్ సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. అది చూసిన బంధువులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో రాత్రి పోలీసులను ఆశ్రయించారు. ఫోన్ లోకేషన్ ఆధారంగా గ్రామశివారులోని పొలం వద్ద ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు, కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోగా పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండడాన్ని గమనించి జిల్లా ఆసుపత్రికి తరలించారు.


కుంటయ్య(ఫైల్)


సూసైడ్ నోట్

పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఎల్లారెడ్డిపేటలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా మృతిచెందాడు. మృతుడికి భార్య విజయ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాగా, సూసైడ్ నోట్‌లో పోలీసులు పట్టించుకోవడం లేదని కుంటయ్య ప్రస్తావించడంపై ఎస్ఐని వివరణ కోరగా ఆరు నెలల క్రితం కిష్టారెడ్డి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి కుంటయ్యపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రియల్ ఎస్టేట్ ప్రాణాలు తీసింది

బీఆర్ఎస్ పార్టీ నుంచి అంకుసాపూర్ ఎంపీటీసీగా కర్కబోయిన కుంటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. పార్టీ కార్యక్రమలతో పాటు గ్రామంలో సమస్యల పరిష్కారానికి ముందుగా ఉండేవాడు. మరోవైపు రియల్ ఎస్టేట్ చేస్తున్న క్రమంలో రెండేళ్ల క్రితం తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఇంటి స్థలం కొందరికి మధ్యవర్తిగా ఉండి విక్రయించాడు. ఆరు నెలల క్రితం భూమి తగాదాల్లో ఉందని కొనుగోలు చేసిన వారు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు తెలిసింది. చెల్లించాలని ఒత్తిడి పెరగడంతో పాటు మధ్యవర్తిగా ఉండి కమిషన్‌పై విక్రయించగా తిరిగి చెల్లించలేని పరిస్థితి ఉండడం, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుంటయ్య మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు బొల్లి రాంమోహన్, మాట్ల మధు తదితరులు పరామర్శించారు.

విధుల నుంచి అన్యాయంగా తొలగించారు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన


గురుకులం ఎదుట బైఠాయించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : పదిహేను ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమను అన్యాయంగా తొలగిస్తే పురుగుల మందు తాగి ఇక్కడే చస్తామంటూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు హెచ్చరించారు. విధుల నుంచి తొలగించడాన్ని నిరసిస్తూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఎదుట పురుగుల మందు డబ్బాతో బైఠాయించారు. ప్రధాన ద్వారం ముందు ఆందోళనకు దిగారు. సుమారు రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనంతో ఔట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహించిన తమను అన్యాయంగా తొలగించారని వాపోయారు. న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినా ఆందోళన కొనసాగించారు. వారికి గిరిజన నాయకులు మద్దతు తెలిపారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ మంజీద్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేరు.

ముగ్గురి బైండోవర్

కరీంనగర్ క్రైం, జూన్ 17(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం ఎలబోతారం గ్రామానికి చెందిన బుచ్చాల ఆదిత్య, బుచ్చాల సురేష్, కొర్రి రాజశేఖర్‌ను మంగళవారం కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఎలబోతారంలో రాత్రి సమయాల్లో ముగ్గురు గొడవలు చేస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నట్లు అందిన ఫిర్యాదులతో బైండోవర్ చేశామని పేర్కొన్నారు. లక్ష రూపాయల సొంత పూచీకత్తుపై వదిలిపెట్టినట్లు తెలిపారు.

- అక్రమంగా ఇసుకను తరలిస్తున్న కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తికి చెందిన చామనపల్లి నరేష్, గాండ్ల సంపత్‌ను మంగళవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

కరీంనగర్ క్రైం, జూన్ 17(ఆంధ్రజ్యోతి): కడుపునొప్పితో బాధపడుతూ గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన గాజుల కొండయ్య(65) అనే వృద్ధుడు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందినట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం.. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్‌కు చెందిన గాజుల కొండయ్య కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్పీ కెనాల్ వద్ద గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు సీఐ తెలిపారు.

తప్పుడు సర్వే నంబర్లతో భూ ఆక్రమణకు యత్నం

- ఆరుగురిపై కేసు నమోదు

కరీంనగర్ క్రైం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): తప్పుడు సర్వే నంబర్లతో భూ ఆక్రమణకు యత్నించిన ఆరుగురిపై పోలీ సులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదు దారు సామాజిక మాధ్యమాల్లో కేసు వివరాలు పోస్ట్ చేయడంతో ఆలస్యంగా వెలుగు చూసింది. కొత్తపల్లి మండలం రేకుర్తి రెవెన్యూ పరిధిలోని 18వ డివిజన్‌లో సర్వే నంబరు 227లో తన పేరిట ఉన్న భూమిని కొంతమంది తప్పుడు సర్వే నంబర్లతో పత్రాలు సృష్టించి కబ్జా చేయాలని ప్రత్నించినట్లు కరీం నగర్‌కు చెందిన అబూబాకర్ ఫిర్యాదుతో కొత్తపల్లి పోలీసులు ఈ నెల 14న ఆరుగురిపై కేసు నమోదు చేశారు. రేకుర్తి రెవెన్యూ పరిధిలో 230 వరకు మాత్రమే సర్వే నంబర్లు ఉండగా, తాజాగా 231, 232, 233 అనే దొంగ సర్వే నంబర్లను సృష్టించారని, అదే విధంగా 227 సర్వే నంబరులోని 37 గుంటల భూమిని కాజేసేందుకు నందెల్లి మహిపాల్, బండి పల్లి సురేందర్, బండారి మారుతీ, అస్తపురం సాయిలు, అస్తపురం తిరుపతి, అస్తపురం మల్లయ్య పేరిట పత్రాలు సృష్టించారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ విషయమై కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డిని వివరణ కోరగా ఆరుగురిపై కేసు నమోదు చేశామని, విచారణ అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బస్సును వెనుక నుంచి ఢీకొన్న మరో బస్సు

- తప్పిన ప్రమాదం

గంగాధర, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): గంగాధర బస్‌స్టాండ్‌లో ఆర్టీసీ బస్సును వెనక నుంచి మరో ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల నుంచి రెండు బస్సులు వరంగల్ వెళ్తున్నాయి. గంగాధర బస్‌స్టాండ్‌లో మూల మలుపువద్ద ఎదురుగా బస్సు రావడంతో ఒక్కసారి డ్రైవర్ బ్రేక్ వేశాడు. దీంతో వెనకాల వస్తున్న మరో బస్సు ముందు బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు అద్దాలు పగలగా ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీణవంక,జూన్17(ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. వీణవంక మండలంలోని కొర్కల్ గ్రామంలోని మానేరు వాగునుంచి ప్రభుత్వం నుంచి ఎటాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక టాక్టర్ డ్రైవర్ నేదురి రాజ్‌కు మార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

కథలాపూర్ : కథలాపూర్ మండలం బొమ్మెన-తక్కళ్లపల్లి శివారులోని పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం రాత్రి రెవెన్యూ అధికారులతో కలిసి పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించామని ఎస్సై నవీన్ తెలిపారు.

ప్రజాధనం వృథా చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

గన్నేరువరం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నాసిరకంగా డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మండల సీపీఐ కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 30 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసి ప్రారంభించి అందులో కొన్ని పిల్లర్ల లెవల్, కొన్ని స్లాబ్, గోడలు, మెట్లను అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను సీపీఐ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూంలు నిర్మించిన కాంట్రాక్టర్ నాసిరకంగా మెటీరియల్‌ను వాడడంతోనే మెట్లు కూలిపోయి శిథిలావస్థకు చేరి లక్షల్లో ప్రజాధనం నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రజాధనం వృథా చేసిన సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, అసంపూర్తిగా మిగిలిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేసి నిరుపేదలకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు కాంతాల అంజిరెడ్డి, మండల నాయకులు కూన మల్లయ్య, పిప్పల్ల కనుకయ్య, అంజనేయులు, కొమురయ్య ఉన్నారు.


డబుల్‌బెడ్ రూం ఇళ్లను పరిశీలిస్తున్న నాయకులు

స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో దమ్మన్నపేట విద్యార్థుల ప్రతిభ

గంభీరావుపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) మినిస్టరీ ఆఫ్ ఎడ్యుకేషన్ - న్యూఢిల్లీ వారు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన జాతీయ స్థాయి స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్- 2025 వైజ్ఞానిక ప్రదర్శనల్లో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. ఈ వైజ్ఞానిక పోటీ ప్రదర్శనలో దేశ వ్యాప్తంగా ఒక లక్ష ఇరవై వేల మంది విద్యార్థులు పాల్గొనగా, ఆన్‌లైన్ ద్వారా 8 దశల్లో పోటీలు నిర్వహించి అత్యున్నత ప్రతిభ చూపిన 27 ఆవిష్కరణల జాబితాను ఈ నెల 15 ప్రకటించారు. దమ్మన్నపేట పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినిలు మలోత్ సుప్రియ, ఈరబోయిన శ్రీ చైత్ర ఈరబోయిన మధు ప్రియ గైడ్ టీచర్ తాడూరు సంపత్ కుమార్ మార్గదర్శకంలో తయారు చేసిన స్మార్ట్ వాష్ బేసిన్ అనే ఆవిష్కరణ ఎంపిక చేసిన 27లో ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావును డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు అభినందించారు. విద్యార్థులు గైడ్ టీచర్‌తో కలిసి జులై 29న ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో డిల్లీలోని ప్రగతి మైదాన్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో వారు తమ ఇన్నోవేషన్‌ను ప్రదర్శించనున్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఏకగ్రీవం దిశగా ముల్కనూర్ సహకార బ్యాంకు ఎన్నికలు

ప్రవీణ్‌రెడ్డి ప్యానల్ ఏకగ్రీవం అయ్యే అవకాశం

భీమదేవరపల్లి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ముల్కనూర్ సహకార బ్యాంకు ఎన్నికల్లో ప్రవీణ్‌రెడ్డి ప్యానల్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికై అవకాశాలు కనబడుతున్నాయి. మొత్తం ముల్కనూర్ సహకార బ్యాంకులో 5 డైరెక్టర్ స్థానాలకు గాను 11 మంది నామినేషన్లు దాఖలు చేశారు. 1వ డైరెక్టర్ స్థానానికి ప్రస్తుత బ్యాంకు అధ్యక్షుడు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, దొంగల చిన్న వెంకట్రాజం, 2వ డైరెక్టర్ స్థానానికి బొల్లంపల్లి కుమారస్వామి, కడారి ఆదామ్, 5వ డైరెక్టర్ స్థానానికి గణవేని శ్రీనివాస్, కూన కనకయ్య, 9వ డైరెక్టర్ స్థానానికి గుర్రాల భాస్కర్‌రెడ్డి, మార్పాటి జైపాల్‌రెడ్డి, బోయినపల్లి రత్నాకర్‌రావు, 15వ డైరెక్టర్ స్థానానికి కాశిరెడ్డి వసంత, కంకల భాగ్యలు నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం నామినేషన్లు పరిశీలించగా అన్ని నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికలాధికారి కోదండరాములు తెలిపారు. కాగా, బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని ఎన్నికలాధికారి తెలిపారు. 11 నామినేషన్లలో 10 నామినేషన్లు ప్రవీణ్‌రెడ్డి ప్యానల్‌కు చెందిన అభ్యర్థులు వేశారు.బుధవారం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఉంటుంది. ఇందులో 11 నామినేషన్లకు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకుండగా, ప్రవీణ్‌రెడ్డి ప్యానల్‌కు చెందిన ఐదుగురు డైరెక్టర్లు ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడి మృతి

కథలాపూర్/చందుర్తి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనం అదుపు తప్పి చందుర్తి మండలం కట్టలింగంపేటకు చెందిన హరీశ్(28) అనే యువకుడు మంగళవారం మృతిచెందాడు. ఎస్సై నవీన్ కథనం ప్రకారం హరీశ్ ద్విచక్ర వాహనంపై అత్తగారింటికి కథలాపూర్‌కు మంగళవారం రాత్రి బైక్‌పై అతివేగంగా వెళ్తున్నాడు. మండలంలోని కలికోట శివారులోని పెద్దమ్మ గుడి వద్ద బైక్ అదుపు తప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలైన హరీశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సుప్రజ గర్భవతిగా కాగా, తల్లిదండ్రులు దేవయ్య, అమ్మాయి ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్‌పై దాడి

మల్యాల, జూన్ 17(ఆంధ్రజ్యోతి): మల్యాల మండలం రాంపూర్‌లో అంగన్‌వాడీ టీచర్‌పై అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు మంగళవారం స్క్రూడ్రైవర్‌తో దాడి చేయడంతో గాయాలయ్యాయి. మల్యాల ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద నిత్యం కొందరు మద్యం సీసాలు, సిగరెట్లు తాగుతూ వాటిని అక్కడే పడేయడంతో అంగన్‌వాడీ టీచర్ బద్దం లక్ష్మి పలు మార్లు గ్రామస్థుల దృష్టికి తీసుకెళ్లింది. తనకు చెడు అలవాట్లు ఉన్నాయని గ్రామస్థులకు టీచర్ చెబుతున్నట్లు ఎలేటి ఆదర్శ్ అనే యువకుడు లక్ష్మితో పలుమార్లు గొడవ పడ్డాడు. మంగళవారం స్క్రూడ్రైవర్‌తో అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి దాడికి పాల్పడగా గాయాలయ్యాయి. దీంతో అంగన్‌వాడీ టీచర్ కూతురు నిహారిక ఫిర్యాదు మేరకు ఆదర్శ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వేములవాడలో కొనసాగుతున్న కూల్చివేతలు

- పనులు పరిశీలించిన జిల్లా ఎస్పీ



శిథిలాలను తొలగిస్తున్న యంత్రాలు

వేములవాడ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా చేపట్టిన ఇళ్లు, భవనాల కూల్చివేత పనులు మూడో రోజు కొనసాగాయి. మూలవాగు వంతెన నుంచి రాజన్న ఆలయం వరకు 80 అడుగుల మేరకు రోడ్లను విస్తరించనుండగా, ఇందులో 243 మందికి చెందిన ఇళ్లు, భవనాలు తొలగించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రస్తుతానికి కోర్టులో ఉన్న 88 నిర్మాణాలను మినహాయించి మిగతా వాటిని అధికారులు జెసిబిలు ప్రోక్లైన్‌ల సహాయంతో తొలగిస్తున్నారు. ఈ క్రమంలో మూడవ రోజు అయిన మంగళవారం నాడు నిర్మాణాలను తొలగిస్తూ, వాటి శిథిలాలతో ప్రజలకు ఇబ్బంది ఎదురు కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పదికి పైగా యంత్రాలతో ఎక్కడికక్కడ భవనాలు ఇల్లు తొలగిస్తుండడంతో దుమ్ము చెలరేగి పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి మంగళవారం కూల్చివేత పనులను పరిశీలించారు. పట్టణ సీఐ వీర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌ను అడిగి కూల్చివేతకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల తొలగింపు సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన స్థానిక అధికారులకు సూచించారు.



పనులు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

గీతన్నల రక్షణ కవచం 'కాటమయ్య కిట్లు'



- జిల్లాకు ఏడాదిలో 1,700 కిట్లు మంజూరు
- ఇప్పటికే 1,961 మందికి శిక్షణ పూర్తి
- ఈ నెలలో మరో 700 గీత కార్మికులకు శిక్షణ

కరీంనగర్ క్రైం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న గీత వృత్తిదారులైన గౌడన్నలను ప్రమాదాల నుంచి రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నది. తాటి చెట్టు, ఈత చెట్టుపైన మోకు జారి ప్రమాదాలకు గురవుతూ గీత కార్మికులు పెద్ద ఎత్తున ప్రాణాలు కోల్పోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న గీత కార్మికులు ఈత, తాటి చెట్లపై నుంచి మోకు జారి కిందపడుతున్నారు. మరి కొందరు చెట్టుపైనే తలకిందులుగా వేలాడుతున్నారు. ఈ సంఘటనల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరి కొందరు తీవ్ర గాయపడి జీవచ్ఛవాల్లా రోజులు వెళ్లదీస్తున్నారు. దీంతో ఆయా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంటున్నాయి. ఇటువంటి సందర్భాల్లో గీత కార్మికులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ద్వారా గీత వృత్తిలో ప్రమాదాలకు గురైన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియాను అందిస్తున్నది. ఈ పథకం కింద లబ్దిదారుల ఎంపిక, ఆర్థిక సహాయం అందుకోవటానికి తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఈత, తాటి చెట్లు ఎక్కి కల్లును గీసే సమయంలో ప్రమాదాలబారిన పడకుండా గీత కార్మికులను రక్షించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 2024లో 'కాటమయ్య రక్షణ కవచ' కిట్లను (సేఫ్టీమోకు) తీసుకువచ్చింది. ఈ సేఫ్టీ మోకులు గీత కార్మికులకు రక్షణ కవచంలా పని చేస్తున్నాయి.



● త్వరలో మూడో విడత కిట్ల పంపిణీ

కరీంనగర్ జిల్లాకు మొదటి విడతలో వెయ్యి, రెండో విడతలో 700 కాటమయ్య రక్షణ కవచం యూనిట్లు మంజూరు అయ్యాయి. ఈ నెలలో మూడో విడతగా మరో 700 కిట్లు ఈ నెలాఖరులోగా మంజూరు అవుతాయని అధికారులు తెలిపారు. నియోజకవర్గాలవారీగా గీతకార్మిక సంఘాలు ఎంపిక చేసిన కార్మికులకు ప్రాధాన్యక్రమంలో కిట్లను అందజేస్తారు. బీసీ సంక్షేమశాఖ, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా గీతకార్మికుల ఎంపిక, శిక్షణ, కిట్ల పంపిణీ చేపట్టాయి. రెండు శాఖల ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచం వినియోగంపై జిల్లావ్యాప్తంగా గీత కార్మికులకు శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1,961 మంది గీతకార్మికులకు శిక్షణ పూర్తి చేశారు. శిక్షణ పూర్తిచేసుకున్న గీత కార్మికుల్లో రెండు విడతల్లో కలిపి 1,624 మందికి కిట్లను అందజేశారు. గీత కార్మికులకు ఈ నెలలో శిక్షణ పూర్తిచేసి కిట్లును వారికి అందజేస్తామని బీసీ సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాశ్ తెలిపారు.

● గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు

ఎక్సైజ్‌శాఖ, బీసీ సంక్షేమశాఖ అధికారులు సంయుక్తంగా గీతకార్మికులకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాటమయ్య రక్షణ కవచాన్ని ఏ విధంగా ఉపయోగించాలి? ఏ విధంగా రక్షణ ఉంటుంది? అనే అంశాలపై శిక్షకులు గీతకార్మికులకు అవగాహన కల్పిస్తూ, తాటి చెట్లపైకి ఎక్కిస్తూ ప్రాక్టికల్‌గా శిక్షణ అందిస్తున్నారు.

బహ్రెయిన్‌లో అరెస్టు అయిన జిల్లా వాసులకు సహకారాలు అందించాలి



వినతిపత్రం అందిస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

జగిత్యాల, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): బహ్రెయిన్‌లోని అల్ మోయ్యాద్ కంపెనీలో డ్రైవర్లుగా పనిచేస్తున్న పలువురు తెలంగాణ వాసులను ఇంధనం దుర్వినియోగం కేసులో అక్కడి పాలకులు అరెస్టు చేశారని, భారత ప్రభుత్వం సహకారం అందించి విడిపించాలని కోరుతూ హైద్రాబాద్‌లో ఎన్‌ఆర్‌ఐ అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద బీంరెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు వినతిపత్రం అందించారు. జిల్లాలోని ధర్మపురి మండలం నేరెళ్లకు చెందిన డ్రైవర్ బొమ్మిడి సుదర్శన్‌తో పాటు మరో ఎనిమిది మంది ఈ కేసులో ఈనెల 4వ తేదీన అరెస్టు అయ్యారని, వారికి న్యాయ సహాయం అందించాలని, జైలు నుంచి విడిపించాలని కోరుతూ ఆయన కుమారుడు నితిన్ హైద్రాబాద్ ప్రజా భవన్‌లోని ప్రవాసీ ప్రజావాణిలో, ఎన్‌ఆర్‌ఐ అడ్వయిజరీ కమిటీకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద బీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి, గుగ్గిల్ల రవి గౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, బొజ్జ అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



గాయపడ్డ మల్లేశం గౌడ్

రుద్రంగి జూన్ 17 (ఆంధ్రజ్యోతి): రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు మల్యాల మల్లేశం గౌడ్ మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తూ తాటి చెట్టు పైనుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. మల్లేశం కుటంబ పోషణ నిమిత్తం వృత్తిపని తాటి చెట్లను ఎక్కుతున్నాడు. రోజూ మాదిరి గానే తాటి చెట్టు ఎక్కుతున్న సమ యంలో ప్రమాదవశాత్తు కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న వారు గమనించి మల్లేశంను ఆసుపత్రికి తరలించారు.

విద్యుత్ వైర్లు తెగి పడి మూడు గేదెలు మృతి

రాయికల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని బ్రిడ్జి సమీపంలో విద్యుత్ వైర్లు తెగి మూడు గేదెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన పాడి రైతులు దండవేణి అంతయ్య, మారసు గంగారాం, గడికొప్పుల మల్లేశం గేదెలు మృతి చెందడంతో వారు కన్నీరుమున్నీరవుతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి తగినంత సహాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారికి జరిమానా

మానకొండూర్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏడుగురు ఇసుక ట్రాక్టర్ల యజమానులకు ఒక్కొక్కరికి కోర్టు రూ. 8వేల జరిమానా విధించినట్లు స్థానిక సీఐ సంజీవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. స్పెషల్ జ్యూడిషియల్ ఎక్సయిజ్ మెజిస్ట్రీట్ ఒక్కొక్క ట్రాక్టర్ యజమానికి రూ. 8 వేల జరిమానాతో పాటు స్థానిక పీహెచ్‌సీలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు.

బసంత్‌నగర్‌లో నాలుగు ఉమ్మడి జిల్లాల స్థాయి వాలీబాల్ పోటీలు



రాష్ట్ర అధ్యక్షుడిని ఆహ్వానిస్తున్న జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, తిరుపతి

సుల్తానాబాద్, జూన్ 17: (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు బసంత్‌నగర్‌లో ఈ నెల 19, 20, 21 తేదీలలో నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, స్పోర్ట్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బసంత్‌నగర్‌లో నిర్వహిస్తున్న ఇన్విటేషనల్ వాలీబాల్ టోర్నమెంట్స్‌లో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబును మంగళవారం సన్మానించి పోటీలకు ఆహ్వానించినట్లు తెలిపారు.

మహిళాశక్తి చీరలతో నేతన్నకు చేతినిండా ఉపాధి

● ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



సిరిసిల్లలో చీరల ఉత్పత్తిని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శైలజ రామయ్యార్

సిరిసిల్ల, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ నేత కార్మికులకు ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో చేతినిండా పని కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సిరిసిల్లలో మరమగ్గాల యూనిట్లను చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలిసి చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కార్మికులతో మాట్లాడారు. ప్రతిరోజు ఎన్ని మీటర్ల చీర ఉత్పత్తి చేస్తున్నారు.. వారానికి ఎంత ఆదాయం వస్తుందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. చీరల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. తమకు ప్రతివారం రూ4 వేల నుంచి రూ 5వేల వరకు ఆదాయం వస్తోందని కార్మికులు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాటాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు చేతినిండా పని కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఇందులో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళా శక్తి కింద చీరల ఉత్పత్తి ఆర్డర్లు అందించామని తెలిపారు. కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయించామని వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, ఆసాములకు దాదాపు ఎనిమిది నెలల పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గతంలోని బతుకమ్మ చీరల బకాయిలు దాదాపు రూ.280 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా దశాబ్దాల కల నెరవేరుస్తూ వేములవాడలో రూ 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన యార్న్ అంతా అక్కడ అందుబాటులో పెడుతున్నామని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖ ఆర్డర్లు సిరిసిల్లకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. సెస్ పరిధిలోని బ్యాక్ బిల్లింగ్ సమస్య కోర్టు పరిధిలో ఉందని దానిపై త్వరలో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. చేనేత జౌళి, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజ రామయ్యార్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన ఆర్డర్లన్నీ ప్రభుత్వం తరఫున అందజేస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రతివారం రూ.4 వేల నుంచి రూ.5వేల వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తిచేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్‌కు సిద్ధం కావాలని పేర్కొన్నారు కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూపరెడ్డి, చేనేత, జౌళి శాఖ జేడీ ఎన్ వెంకటేశ్వర్లు, ఏడీ రాఘవరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, వైద్యశివప్రసాద్, ఆడెపు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



బద్దిపోచమ్మ ఆలయం వద్ద భక్తులు



అంజన్న ఆలయ ఆవరణలో భక్తులు

వేములవాడ కల్చరల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. సోమవారం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న భక్తులు అమ్మవారికి ఎంతో ఇష్టమైన మంగళవారం ఉదయాన్నే మట్టి పాత్రల్లో అమ్మవారికి నైవేద్యం వండుకుని డప్పుచప్పుళ్ల మధ్య శివసత్తుల నృత్యాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. నెత్తిన బోనాలతో భక్తులు అమ్మవారి దర్శనం కోసం సుమారు నాలుగు గంటలపాటు నిరీక్షించారు. ఆలయంలోకి చేరుకున్న భక్తులు ముందుగా పట్నం వేసి నూతన వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.

కొండగట్టులో రద్దీ

మల్యాల: కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రం మంగళవారం భక్తులతో రద్దీగా మారింది. మంగళవారం వేకువ జాము నుంచే వేలాదిగా తరలివచ్చిన వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో అభిషేక పూజలు చేశారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. అంజన్న దర్శనంకు వచ్చిన కరీంనగర్‌కు చెందిన డాక్టర్ సాహిల్‌రావు తన సెల్‌ఫోన్ పోగొట్టుకోగా పోలీస్ అవుట్‌పోస్ట్ ఏఎస్సై చిలుక శ్రీనివాస్ అప్పగించారు. అప్పగించిన ఫోన్ విలువ లక్ష వరకు ఉంటుందని భక్తుడు తెలిపాడు.

ప్రమాదకరంగా కాలువ వంతెనలు

- ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రజలు



డీ86 కాలువపై శిథిలావస్థలో ఉన్న వంతెన

చొప్పదండి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): కాకతీయ కాలువపై నలభై ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. 1980కి ముందు కాకతీయ కాలువ నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన వంతెనలు ప్రమాదకరంగా మారాయి. అప్పటి జనాభా, పరిస్థితులకు అనుగుణంగా వంతెనలను నిర్మించారు. అవి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేవు. దీంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చొప్పదండి పట్టణ శివారులోని డీ86 కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. ఈ వంతెనపై నుంచి ప్రతి రోజు పదుల సంఖ్యలో భారీ వాహనాలు రైస్ మిల్లులకు వెళుతుంటాయి. ఏడేళ్ల గడుస్తున్నా ఈ వంతెనకు మరమ్మతులు చేయడం లేదు. గతంలో ఈ వంతెనకు మరమ్మతులు చేపట్టి బాగు చేయాలని రాష్ట్ర భారీ నీటి పారుదల మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించినా ఫలితం లేదు.

● కార్ట్ బ్రిడ్జితో ఇబ్బందులు...

చిట్యాలపల్లి పరిధిలోని కాకతీయ ప్రధాన కాలువపై నుంచి రైతులు పొలాల వద్దకు పోయేందుకు నిర్మించిన కార్ట్ బ్రిడ్జి (ఎడ్ల బండ్ల వంతెన) వంతెన శిథిలావస్థకు చేరింది. 1980 ప్రాంతంలో ఎడ్ల బండ్లు పోయేందుకు వీలుగా వంతెన నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం ఎడ్ల బండ్లు కనుమరుగయ్యాయి. రైతులు వ్యవసాయానికి ఉపయోగిస్తున్న ట్రాక్టర్లు, హార్వెస్టర్లు పోవడానికి వీలులేకుండా ఈ బ్రిడ్జి నిరుపయోగంగా మారింది. గ్రామం నుంచి పొలాలకు వెళ్లాలంటే రైతులు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న రెవెల్లి వద్ద బ్రిడ్జి దాటాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కాలువ నీటి ప్రవాహం లేనందున బ్రిడ్జికి మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.



ఇరుకుగా ఉన్న వంతెన

ఇందిరమ్మ ఇళ్లకు తప్పిన ఇసుక ఇబ్బందులు

టోకెన్ల ద్వారా ఉచితంగా అందజేయనున్న అధికారులు

గన్నేరువరం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలకు సొంతింటి కల నెరవేరేలా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి విడతల వారీగా ఎనిమిది ట్రిప్పుల ఇసుకకు టోకెన్లను అధికారులు అందజేయనున్నారు. మండలంలోని 17 గ్రామాల్లో మొదటి విడతలో 307 మందికి అధికారులు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేశారు. ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులు 20 రోజుల్లోగా ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని అధికారులు తెలిపారు. లేకుంటే వాటిని రద్దు చేసి వేరొకరికి ఇవ్వనున్నట్లు అధికారులు తెలపడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం హౌసింగ్ ఏఈ, గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమక్షంలోనే ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి పనులను ప్రారంభిస్తున్నారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక దొరకడం లబ్ధిదారులకు ఇబ్బందిగా మారడంతో నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయి. అధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో ఇసుకకు డీడీలు కట్టాలా వద్దా అని, కడితే ఎన్ని ట్రిప్పులకు అనుమతులు ఇస్తారన్న అనుమానాలతో గందరగోళానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా టోకెన్ల ద్వారా అందిస్తామని అధికారులు తెలపడంతో వారికి ఊరట లభించింది.



గన్నేరువరం గ్రామపంచాయితీ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇల్లు

ఇందిరమ్మ ఇళ్లకు ఎనిమిది ట్రిప్పుల ఇసుక ఉచితం

- ఎంపీడీవో శ్రీనివాస్, గన్నేరువరం



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇసుకకు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ప్రతి ఇంటికి టోకెన్ల ద్వారా ఎనిమిది ట్రిప్పుల ఇసుకను ఉచితంగా ప్రభుత్వమే అందించనుంది. ఇసుక తరలింపునకు ట్రాక్టర్‌కు అయ్యే ఖర్చును మాత్రమే లబ్ధిదారు చెల్లించాలి. ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసుకుని సంబంధిత ఇంటి మెటీరియల్ లబ్ధిదారు సమకూర్చుకున్నాక హౌసింగ్ ఏఈ, ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శి పరిశీలించి ఇసుకకు టోకెన్లను జారీ చేస్తారు.

ఈవోను సన్మానించిన ఆలయ ఉద్యోగుల సంఘం



ఈవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

వేములవాడ కల్చరల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి నూతనంగా ఇన్‌చార్జి ఈవోగా వచ్చిన రాధాబాయిని ఆలయ ఉద్యోగుల సంఘం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. రాజన్న ఆలయంలోని ఈవో కార్యాలయంలో ఈవోకు అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ మండల కార్యవర్గం

ఇల్లంతకుంట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : మహిళా కాంగ్రెస్ మండల కార్యవర్గాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు మండల శాఖ అధ్యక్షురాలు వెలిచాల జ్యోతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా గజ్జల కరుణ, ఉపాధ్యక్షురాలుగా కీసరి సుజాత, కార్యదర్శులుగా తడకపెల్లి జ్యోతి, బోయిని పద్మ, గ్రామ కమిటీలలో శ్యామల, మంజుల, జేరిపోతుల కళ్యాణి, కొడిశెల పద్మ, జంగిటి మమత, గజ్జల సీత, తడకపెల్లి అనూషను నియమించినట్లు తెలిపారు.

అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఇల్లంతకుంట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ అనుమతులు లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కెం నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనుమతులు లేకపోయినా అడ్మిషన్లు తీసుకొని పాఠశాలలు నడిపిస్తున్నారని, సరైన వాహన ధ్రువీకరణ పత్రాలు లేకుండానే వాహనాలు తిప్పుతున్నారని పేర్కొన్నారు. అయినా అధికారుల ఎందుకు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

సేవలు చిరకాలం నిలిచిపోతాయి..

ముస్తాబాద్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుడిగా సర్గం రాధాకృష్ణ చేసిన సేవలు చిరకాలం విద్యార్థుల్లో నిలిచిపోతాయని మండలంలోని కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో రాధకృష్ణ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సత్కరించి అభినందించారు. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. గణితశాస్త్ర ఉపాధ్యాయుడిగా చక్కటి బోధనలను అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు దేవేంద్రచారి, నాయకులు కరుణాకర్, క్యారం రాజు, గాంత రాజు, బొందుగుల దేవిరెడ్డి, మంద బాల్‌రెడ్డి, బషీర్, కుటుంబ సభ్యులు సాయి కృష్ణ హర్షిత్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

ఎల్లారెడ్డిపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగుండారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ప్రభుత్వం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి మొదటి విడతలో 184 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. 105 ఇళ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయన్నారు. 22 మందికి ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో రూ.లక్ష జమ చేసిందన్నారు. ప్రారంభించని ఇళ్ల లబ్ధిదారులతో చర్చించి ప్రభుత్వం అందించే రూ.5లక్షల వ్యయంతో గుత్తేదారులకు నిర్మాణ పనులను అప్పగించనున్నామన్నారు. నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్, రాజేందర్, శ్రీనివాస్, రాజునాయక్, దేవేందర్ ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పల్లెల ప్రగతి



బోరు బావి తవ్వకాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి

ఎల్లారెడ్డిపేట, జూన్17(ఆంధ్రజ్యోతి): పల్లెల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం అధిక నిధులను కేటాయిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం, ఎస్సీ స్మశాన వాటిక ఆవరణలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ నిధులతో తలపెట్టిన బోరు బావుల తవ్వకాలకు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, లక్ష్మారెడ్డి, బుగ్గారెడ్డి, నరేశ్, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీకాంత్, సాయిచరణ్, కిరణ్‌నాయక్, దేవదాస్, రాంరెడ్డి, దయాకర్, సాయికుమార్, బాల కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజేపీ బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

ఎల్లారెడ్డిపేట, జూన్ 17(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మహాత్మజ్యోతి బాపూలే బీసీ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం అడ్వాన్స్‌సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దోస్త్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ వీరప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పొందే విద్యార్థులు ఈనెల 19లోపు దోస్త్ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. తమ ధ్రువీకరణ పత్రాలతో కళాశాలలో హాజరు కావాలని సూచించారు. బీఎస్సీ(ఎంపీసీ), బీఎస్సీ(ఎంపీసీఎస్), బీఎస్సీ(ఎంఎస్టీసీఎస్), బీఎస్సీ(బీజడ్సీ), బీకాం కంప్యూటర్స్, బీఏ కోర్సుల్లో సీట్లు కేటాయించడం జరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు పదో తరగతి, ఇంటర్ మార్కుల పత్రాలు, ఆదాయం, కుల ధ్రువీకరణ, టీసీ ఇతర పత్రాలను కళాశాలలో సమర్పించాలని ప్రిన్సిపాల్ వీరప్రభాకర్ కోరారు.

ముగిసిన రెవెన్యూ సదస్సులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గ్రామాల్లో ఈనెల 3 నుంచి నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం ముగిశాయని నాయబ్ తహసీల్దార్ మురళీకృష్ణ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. రాచర్లగుండారంలో కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. దరఖాస్తుల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాజేందర్, గౌస్, శ్రీనివాస్, రాజునాయక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చందుర్తి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన నగరం వర్షిత్(9) అనే బాలుడు అనారోగ్యంతో 20 రోజుల క్రితం మృతి చెందాడు. బాధిత కుటుంబానికి దుబాయ్, సౌదీ గ్రూపులు మృతుడి తండ్రి తిరుపతికి మంగళవారం ఎస్సై జిల్లెల రమేష్ చేతుల మీదుగా 27100 రూపాయలతో పాటు 25 కేజీల బియ్యం అందజేశారు. బండపల్లి దేవయ్య, రొండి కిషన్, మాదం బాబు, కొడగంటి గంగాధర్, గట్టు లక్ష్మీనారాయణ, లోకోజు సతీష్, పాటి సుధాకర్, నగరం శంకర్ పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

చందుర్తి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): చందుర్తి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌ను తెలంగాణ మాల మహానాడు సంఘం నాయకులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నీరటి శ్రీనివాస్ బత్తుల అశోక్ నీరటి అంజయ్య, నీరటి ప్రసాద్, సురేష్, సుధాకర్, ప్రదీప్, మొండయ్య, వాసు, పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా..

- పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి - మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు



సిరిసిల్లలో ధర్నా చేస్తున్న సునీతారావు, కాంగ్రెస్ మహిళలు

సిరిసిల్ల టౌన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాకు మహిళలు బుద్ధి చెప్పాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. జైభీమ్, జైమహాత్మా, జైసంవిధాన్‌లో భాగంగా మంగళవారం మహిళా కాంగ్రెస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక నేతన్నచౌక్ వద్ద పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజీల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. అనంతరం స్థానిక బీవైనగర్‌లో కాంగ్రెస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత అధ్యక్షతన జిల్లాస్థాయి సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర పర్యటనలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. రాజ్యాంగంలో మార్పులు తీసుకురాలని బీజేపీ ప్రభుత్వం దురుద్దేశంతో ఉన్నారని ఆరోపించారు. దేశంలోని సామాన్యుల నడ్డి విరిచే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్, డీజీల్, పెట్రోల్ ధరలను పెంచుతూ పోతోందన్నారు. విద్యార్థుల పెన్సిల్స్ నుంచి చెప్పుల వరకు జీఎస్టీ వసూలు చేస్తుందని ఆరోపించారు. సామాన్య ప్రజలకు అండగా ఉండాలని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, రూ. 500లకు వంట గ్యాస్ సిలిండర్‌ను ఇస్తోందన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేపట్టిందని పేదవారికి రేషన్ ద్వారా సన్న బియ్యం పథకంను అందిస్తుందన్నారు. కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్, పెట్రోల్, డీజీల్ ధరలను పెంచుతూ చివరికి మహిళల చీరలపై జీఎస్టీ వేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మాత్రం ధరలను తగ్గించి అధికారంలోకి రాగానే మళ్లి ధరలను పెంచుతుందని రానున్న రోజుల్లో బీజేపీని ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు. సోనియాగాంధీ బంగారు తెలంగాణను ఇస్తే బందిపోట్ల రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటేనని రెండు పార్టీలు కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలాగా మార్చాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడిన కేసీఆర్, కేటీఆర్‌కు బుద్ధి చెప్పడానికి సమయం వచ్చిందని ఈడీ, ఏసీబీ కోర్టుల చుట్టు తిరుగుతున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఉద్యోగాల భర్తిచేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చాకే రేషన్‌కార్డులు, సన్నబియ్యం పంపిణీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇవ్వడంలో కొంచం ఆలస్యం అవుతుండవచ్చని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ముందుకు వెల్తున్నారని ప్రజలు గమనించాలని కోరారు. ప్రభుత్వం సిరిసిల్ల పవర్‌లూం కార్మికులకు 10శాతం నూలు సబ్సిడీ, రూ.5లక్షల వరకు ముద్ర రుణాలు, ప్రభుత్వం నుంచి ఆర్డర్లు ఇస్తూ కార్మికులకు ఉపాధి, నేతన్నల బీమా, మగ్గం శిక్షణలు ఇస్తూ పరిశ్రమలను కార్మికులను ప్రోత్సహిస్తోందన్నారు. అనంతరం పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమిపూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు స్వరూప, నాయకురాల్లు మడుపు శ్రీదేవి, రోజా, పద్మ, రుక్మిణి, లహరి, హారిక, వనిత, రాజ్యలక్ష్మి, జ్యోతి, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతుల్లో పెట్టుబడి సంబురం

(5వ పేజీ తరువాయి)

25,250 ఎకరాలు, సిరిసిల్లలో 5,883 ఎకరాలు, తంగళ్లపల్లిలో 22,031 ఎకరాలు, వీర్నపల్లిలో 8,792 ఎకరాలు, ఎల్లారెడ్డిపేటలో 21,130 ఎకరాలు, బోయినపల్లిలో 21,310 ఎకరాలు, చందుర్తిలో 21,610 ఎకరాలు, కోన రావుపేటలో 23,700 ఎకరాలు, రుద్రంగిలో 10,105 ఎకరాలు, వేములవాడ 10,578 ఎకరాలు, వేములవాడ రూరల్‌లో 15,614 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో వరి 1.84 లక్షల ఎకరాలు, పత్తి 49,760 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. పెసర 79 ఎకరాలు, కందులు 1,155 ఎకరాలు, మొక్కజొన్న 1,600 ఎకరాలు, జొన్నలు 14 ఎకరాలు, ఇతర పంటలు 6,304 ఎకరాలు సాగుకు సిద్ధమ య్యారు. ఇందుకోసం జిల్లాలో రైతుల కోసం 56,568 క్వింటాళ్ల వరి విత్తనాలు, పెసర 4.08 క్వింటాళ్లు, మొక్కజొన్న 27.04 క్వింటాళ్లు పత్తి 1,28,650 ప్యాకేట్లు కందులు 122.5 క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని సిద్ధం చేశారు. వానాకాలం సాగులో ఎరువులు 56,060 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అంచనా వేశారు. ఇందులో యూరియా 25,370 మెట్రిక్ టన్నులు, డీఏపీ 3,460 మెట్రిక్‌టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 22,390 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 4,115 మెట్రిక్ టన్నులు ఎస్ఎస్‌పీ 725 మెట్రిక్ టన్నులు ఉపయోగించనున్నారు.

చంద్ర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



జ్ఞాపికలను అందజేస్తున్న రామరాజు

బోయినపల్లి జూన్ 17 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత విద్యార్థులను పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తున్న చంద్ర ఎడ్యుకేషన్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జడ్పీ డిప్యూటీ సీఈవో వంగ గీత అన్నారు. బోయినపల్లి మండలంలో కొదురుపాక వెంకట్రావుపల్లి వరదవెల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను చంద్ర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జ్ఞాపికాలను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాకులు రిటైర్డ్ ఎంఈవో చిన్న మాధవుని రామరాజు-లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో మిత్ర బంధం కొనసాగిస్తూనే పోరాటాలు

- సీపీఐకి పునర్ వైభవం తీసుకొస్తాం - జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి సుదర్శన్

సిరిసిల్ల టౌన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో మిత్ర సంబంధాలు కొనసాగిస్తూనే ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని నూతనంగా ఎన్నికైన సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణం సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మంద సుదర్శన్‌ను సీపీఐ జిల్లా, పట్టణ నాయకులు శాలువాతో సన్మానించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంద సుదర్శన్ మాట్లాడారు. జిల్లాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన బద్దం ఎల్లారెడ్డి, అనబేరి ప్రభాకర్‌రావు, గుమ్మి పుల్లయ్య స్పూర్తితో జిల్లా కౌన్సిల్ కార్యవర్గం సభ్యుల సహకారంతో సీపీఐకి జిల్లాలో పునర్ వైభవం తీసుకొస్తామన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో పార్టీ బలంగా ఉన్నచోట సీపీఐ పోటీ చేస్తుందన్నారు. జిల్లాలో అన్ని ప్రజా సంఘాలను బలోపేతం చేస్తూ కార్మికవర్గ ప్రయోజనాల కోసం నిరంతరం పనిచేస్తామని అన్నారు. జిల్లాలో వ్యవసాయానికి యోగ్యమైన లక్ష ఎకరాల పైచిలుకు పోడు భములు ఉన్నాయని వాటిని అర్హులైన రైతు కూలీలకు పంచాలని భవిష్యత్తులో పారాటాలు చేస్తామన్నారు. జిల్లాలోని అర్హులైన నిరుపేదలందరికి కూడా ప్రభుత్వం నివేశ స్థలాలు ఇచ్చి నిర్మాణం కోసం రూ.8లక్షలు ఇవ్వాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మానేరు నదిపై దాదాపు రూ. 100 కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించి తొమ్మిది చెక్ డ్యాములు నిర్మించగా అందులో ఏడు చెక్ డ్యాములు వరదలతో కూలిపోయాయని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తిరిగి నిర్మించి గతంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చెక్ డ్యాములను నిర్మించిన కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 40 సంవత్సరాల క్రితం సీపీఐ ఆధ్వర్యంలో సుదీర్ఘమైన పోరాటాలు చేసి బద్దం ఎల్లారెడ్డినగర్‌లో సుమారు 2000 మందికి నివేశ స్థలాలు ఇప్పించడం జరిగిందన్నారు. నాటి నివేశన స్థలాలకు గత ప్రభుత్వం రిజిష్టేషన్ హక్కులను కల్పించాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపటినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రిజిష్ట్రేన్ హక్కులు లేక పోవడంతో లబ్ధిదారులు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు రిజిష్ట్రేషన్ హక్కులు కల్పించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ హక్కులను పూర్తిగా కాలరాస్తోందని అందులో భాగంగా ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను అడవుల నుంచి తరిమివేసే ప్రయత్నంలో భాగంగా ప్రశ్నించే వారిని ఎన్‌కౌంటర్ల పేరుతో చంపుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను విరమించుకోవాలని మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మాజీ జిల్లా కార్య దర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి, నాయకులు కడారి రాములు, అజ్జ వేణు, మీసం లక్ష్మన్, కేవీ అనసూర్య, మంద అనిల్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన

గంభీరావుపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీబీ చాంపియన్స్‌కి శిక్షణ ఇచ్చారు. క్షయ వ్యాధి కేసులు తగ్గించడం కోసం తీసుకోవాల్సిన చర్యలు, క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై అవగాహన కల్పించారు. ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ వేణు గోపాల్‌రెడ్డి, సీహెచ్‌వో రమేష్, జిల్లా లీడ్ ఆఫీసర్ శ్రీనివాస్, రిసోర్స్ ఆఫీసర్ వాసవాచారి, ఎస్‌టీఎస్ మహిపాల్, పీహెచ్‌సీ సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

యోగా దశాబ్ది ఉత్సవాలు

గంభీరావుపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండలం నర్మాల గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో యోగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యోగాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయూష్ జిల్లా ఇన్‌చార్జీ ఆఫీసర్ శశిప్రభ, కళాశాల ప్రిన్సిపాల్ సృజన, యోగా శిక్షకులు దేవయ్య, దర్మపురి, ఉపాధ్యాయురాలు బృందం, విద్యార్థినులు ఉన్నారు.

కార్యాలయాన్ని సొంత భవనంలోకి మార్చాలి

- చేనేత జౌళి శాఖ కమిషనర్‌కు సీఐటీయూ నాయకుల వినతి




వినతి పత్రాన్ని అందిస్తున్న నాయకులు

సిరిసిల్ల కలెక్టరేట్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణంలో ఉన్న సొంత భవనంలోకి చేనేత జౌళి శాఖ కార్యాలయాన్ని తరలించడంతోపాటు బతుకమ్మ చీరలను తయారుచేసిన మరమగ్గాల కార్మికులకు రావాల్సిన 10 శాతం యారన్ సబ్సిడీలను అందించాలని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ కోరారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన సమావేశానికి హాజరైన చేనేత జౌళిశాఖ కమిషనర్ శైలజ రామయ్యార్‌ను సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రాలను అందించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్క్ కార్మికులు, ఇతర రాష్ట్రాల కార్మికులకు రావాల్సిన పది శాతం యారన్ సబ్సిడీ ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. వెంటనే కార్మికులకు ఆ సబ్సిడీ డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులకు అన్యాయం చేయకుండా యారన్ సబ్సిడీ వారికి కూడా వర్తింపజేయాలన్నారు. కార్మికులు ఎంతో కష్టపడి భార్యపిల్లలను వదిలి ఇక్కడకు వచ్చి పనులు చేస్తున్నారని వారి కష్టాన్ని కాజేయడం సరైందికాదన్నారు. అందరి కార్మికులను సమానంగా చూడాలని బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇతర రాష్ట్రా కార్మికులకు యారన్ సబ్సిడీలను అందించకుంటే పెద్దఎత్తున పనిబంద్ చేయించి ఆందోళనలు, పోరాటాలు చేస్తామన్నారు. కలెక్టరేట్‌లో చేనేత జౌళిశాఖ కార్యాలయాన్ని మార్చడం వల్ల కార్మికుల తమ సమస్యలను అధికారులకు చెప్పుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కమిషనర్ స్పందించి పట్టణంలోని బీవైనగర్‌లో ఉన్న సొంత భవనంలోకి చేనేత జౌళిశాఖ కార్యాలయాన్ని తరలించి కార్మికుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. సిరిసిల్లలో బతుకమ్మ చీరలను ఇచ్చిన మాదిరిగానే మహిళా శక్తి చీరలకు మరమగ్గాల కార్మికులతో పాటు అనుబంధ రంగాల కార్మికులకు యారన్ సబ్సిడీని కొనసాగించాలని కోరారు. వర్కర్‌టూఓనర్ పథకాన్ని వెంటనే పూర్తి చేసి కార్మికులకు అందించాలన్నారు. మహిళాశక్తి చేతులకు సంబందించి నాణ్యమైన యారన్ రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతన్నారని నాణ్యమైన యారన్‌ను సప్లై చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోడం రమణ తదితరులు పాల్గొన్నారు.

‘సహకార అధికారి ఏక పక్ష నిర్ణయం’

సిరిసిల్ల టౌన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా సహకార అధికారి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు ఆరోపించారు. మంగళవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో సభ్యులు మాట్లాడారు. ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలక వర్గం అధ్యక్షుడు రొండ్ల తిరుపతిరెడ్డి వ్యక్తిగత పర్యటనలో భాగంగా అమెరికా వెళుతున్నందున సంఘం తాత్కాలిక అధ్యక్షుడి నియామకం సమావేశాన్ని ఈ నెల 16న ఏర్పాటు చేసిన సమావేశంలో మెజార్టీ సభ్యులు పాలక సభ్యుడైన నాయిని నవీన్‌కుమార్‌ను నియమించాలని తీర్మానం చేశారన్నారు. తీర్మాన పత్రాన్ని జిల్లా సహకార అధికారికి పాలకవర్గ సభ్యులందరు కలిసి ఇవ్వగా సంఘం పరిధిలో తీర్మానం చేసుకొని తిరిగి పంపించాలని జిల్లా సహకార అధికారి చెప్పారన్నారు. అదేరోజు సాయంత్రం పాలకవర్గం సభ్యులకు ఎటువంటి సమాచారం లేకుండా ఏకపక్షంగా తాము ఇచ్చిన తీర్మానం కాపీ కాదని మరో సభ్యుడికి తాత్కాలిక అధ్యక్ష పదవి నియామక పత్రాన్ని జిల్లా సహకార అధికారి ఇచ్చారని ఆరోపించారు. మెజార్టీ పాలకవర్గ సభ్యుల తీర్మాణాన్ని కాదని మరోవ్యక్తికి నియామక పత్రం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ నియామకం పూర్తిగా అప్రజాస్వామ్యమని ఆరోపించారు. ఈ సమావేశంలో సభ్యులు గన్నారం వసంత, కొమటిరెడ్డి నర్సింహరెడ్డి, కట్ట కట్ట సుధాకర్‌రెడ్డి, గజ్జెల సత్తయ్య, సుజన్‌రెడ్డి, చల్లా నవీన్ రెడ్డి, నాయిని నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

11 ఏళ్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన అద్భుతం



రుద్రంగిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

రుద్రంగి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలో 11 ఏళ్ల ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన అద్భుతంగా ఉందని, రుద్రంగి మండల బీజేపీ ఆధ్యక్షులు కర్నవత్తుల వేణు అన్నారు. 70ఏళ్లలో చేయని దేశాభివృద్ధిని 11 ఏళ్లలోనే మోదీ చేసి చూపించారన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం మోదీ 11 ఏళ్ల పాలనపై కరపత్రాలను బీజేపీ నాయకులు ఇంటింటా పంపిణీ చేస్తు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 81 కోట్ల మందికి గరీబ్ కళ్యాన్ అన్న యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ పంపిణీ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా 4 కోట్లకు పైగా ఇండ్ల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి భాలకిషన్‌రావు, అల్లూరి రవిందర్, బోయిని రాజు, మొగుళ్ల శ్రీహరి, దర్శనపు లింగయ్య, మంచే వసంత్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

వేములవాడ టౌన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆ పార్టీ నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. వేములవాడ మండలం నందికమాన్ చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షుడు బుర్రశేఖర్ నేతృత్వంలో కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గత 11 సంవత్సరాల కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో శంకర్, గుండెకర్ల లక్ష్మణ్, భాస్కర్, రేగుల పర్శరాములు, ఎరగొక్కుల రమేష్, రెడ్డవేని శ్రీనివాస్, సంజీవరెడ్డి, భాను, శ్రీనివాస్, రాము, తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చందుర్తి జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్‌లు అన్నారు. చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి మీకోసం ప్రోగ్రాం నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని సెస్ అధికారులు



చంద్రంపేటలో కూలిపోయిన సిమెంట్ స్తంభం

సిరిసిల్ల రూరల్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల అర్బన్ పరిధిలోని చంద్రంపేట, జ్యోతినగర్‌లలో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిని తొలగించాలని గ్రామస్థులు సెస్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేదు. చంద్రంపేట, జ్యోతినగర్‌లలో సిమెంట్ విద్యుత్ స్తంభాలు పగుళ్లు వచ్చి కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయని ఆరునెలల క్రితం సెస్ చైర్మన్‌తోపాటు ఎండీకి ఫిర్యాదులు గ్రామస్థులు చేయడంతో అధికారులు పర్యటించారు. ప్రమాదకరంగా ఉన్న 22స్తంభాలను మార్చాలని అధికారులు సెస్‌ఎండీకి నివేదికను అందించారు. అయితే ఏడు స్తంభాలను మార్చి మిగితా వాటిని వదిలేశారు. మంగళవారం చంద్రంపేట ప్రధాన రహదారిపై సిమెంట్ విద్యుత్ స్తంభం ఒక్కసారిగా పడిపోయింది. ఆ ప్రాంతంలో ప్రజలు ఎవరు లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి చంద్రంపేట, జ్యోతినగర్ ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న సిమెంట్ విద్యుత్ స్తంభాలను మార్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఫిర్యాదులు చేసిన స్పందన లేదు..

- జీనవేణి శ్రీకాంత్‌యాదవ్, చంద్రంపేట



సిరిసిల్ల అర్బన్ పరిధిలో చంద్రంపేట, జ్యోతినగర్ ప్రాంతాల్లో సిమెంట్ విద్యుత్ స్తంభాలకు పగుళ్లు ఏర్పడి కూలిపోయే ఉన్నాయని వాటిని మార్చాలని సెస్ ఎండీకి పలుమార్లు ఫిర్యాదులు చేశాం. సెస్ సిబ్బంది వచ్చి పరిశీలించి 22 స్తంభాలను మార్చాలని ప్రకటించి 7 మాత్రమే కొత్తగా వేశారు. మిగతా స్తంభాలను పట్టించుకోవడంలేదు. సెస్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలి.